భారతీయ క్షిపణి వ్యవస్థ

By
Anantha Vijaya Saradhi

1. భారతదేశం చేపట్టిన క్షిపణి కార్యక్రమం పేరు?

జ. Integrated Guided Missile Development Programme (IGMDP)

2. భారతదేశం అమ్ముల పొదిలోని మధ్యంతర శ్రేణి (Integrated Range Ballistic Missile (IRBM)) బాలిస్టిక్ క్షిపణి యేది?

జ. అగ్ని

3. 1989లో మొట్టమొదటిసారిగా పరీక్షించిన అగ్ని – 1 క్షిపణి ఎంత దూరంలోని లక్ష్యాలను ఛేదించగలదు?

జ. 700 – 80 కి.మీ

4. ఒక అణ్వస్త్రాన్ని మోసుకుపోగల అగ్ని – 1 పేలోడ్ సామర్థ్యం ఎంత?

జ. 1000 కిలోలు

5. అగ్ని – 1 ఏ దేశాన్ని దృష్టిలో ఉంచుకొని రూపొందించారు?

జ. పాకిస్థాన్

6. సమగ్ర నిర్దేశిత క్షిపణి అభివృద్ధి కార్యక్రమం(IGMDP)లో భాగంగా జరిపే పరీక్షలను రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ (DRDO) చాందీపూర్ కేంద్రం నుంచి నిర్వహిస్తున్నది. ఈ కేంద్రం ఏ రాష్ట్రంలో ఉంది?

జ. ఒడిశా

7. ఏ దేశం ప్రాంతాలను దృష్టిలో ఉంచుకొని 2000 – 2500 కిలోమీటర్ల పరిధి గల అగ్ని – II క్షిపణిని అభివృద్ధి చేయడం జరిగింది?

జ. పశ్చిమ చైనా, ఆసియా

8. 3500 – 5000 కి.మీ పరిధిగల అగ్ని – III క్షిపణి భారతదేశ అణు రక్షణ (Nuclear deterrent) కార్యక్రమంలోని అతి ముఖ్యమైన అస్త్రం. ఈ క్షిపణి ఏ దేశాన్ని పరిగణనలోకి తీసుకొని వృద్ధి చేయడం జరిగింది?

జ. చైనా

9. 2006 జూలై 9న ఒడిశా సముద్ర తీరాన ఉన్న ఏ ద్వీపం నుంచి అగ్ని – III క్షిపణి పరీక్షను నిర్వహించారు?

జ. వీలర్ ద్వీపం

10. అగ్ని క్షిపణులు ఛేదించగల లక్ష్యాలు ఏ కోవలోకి వస్తాయి?

జ. ఉపరితలం నుంచి ఉపరితలం లక్ష్యాలు (Surface-to-surface)

11. దగ్గరి పరిధి (Short range) ఉపరితలం నుంచి ఉపరితలం (Surface-to-surface) క్షిపణి శ్రేణి పేరు?

జ. పృథ్వి

12. ఇప్పటి వరకు పృథ్వి శ్రేణిలోని ఎన్ని క్షిపణులను పరీక్షించారు?

జ. 3

13. 1988లో భారతదేశం మొదటిసారి తన సొంత పరిజ్ఞానంతో రూపొందించిన ఏ క్షిపణిని శ్రీహరికోటలోని SHAR రాకెట్ కేంద్రం నుంచి పరీక్షించింది?

జ. పృథ్వి

14. ప్రస్తుతం మన శాస్త్రవేత్తల పరిశోధనలో ఉన్న అగ్ని – V క్షిపణి పరిధి ఎన్ని కిలోమీటర్లు?

జ. 5000

15. 5000 కి.మీ పైన పరిధి (రేంజ్) ఉన్న క్షిపణులను ఏ విధంగా వర్గీకరిస్తారు?

జ. ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులు (Inter continental Ballistic Missiles –ICBMs)

16. ప్రస్తుతం భారతదేశం అమ్ముల పొదిలో ఉన్న ICBM పేరు?

జ. మన దగ్గర ICBMs ప్రస్తుతం లేవు.

17. పృథ్వి క్షిపణి నౌకాదళ రూపాంతరం (Naval version) పేరు?

జ. ధనుష్

18. పృథ్వి– 1 క్షిపణి పరిధి ఎంత?

జ. 150 కి.మీ.

19. పృథ్వి– 1 ఎన్ని కిలోల అణు వార్‌హెడ్ (అణ్వస్త్రం)ను మోసుకెళ్ళగలదు?

జ. 1000

20. పృథ్వి – 1ను త్రివిధ దళాలలో ఏ దళానికి ఉద్దేశించి రూపొందించారు?

జ. భారత సైన్యం (ఆర్మీ)

21. భారత వాయుసేన కోసం అభివృద్ధి పరచిన పృథ్వి రకం ఏది?

జ. పృథ్వి– II

22. పృథ్వి – II పేలోడ్ సామర్థ్యం, పరిధి ఎంత?

జ. 500 కిలోలు, 250 కిలోమీటర్లు

23. భారత సైన్యం (ఆర్మీ), వాయుసేన (ఎయిర్‌ఫోర్స్) రెండింటికీ సేవలందిస్తున్న పృథ్వీ క్షిపణుల పేర్లు?

జ. పృథ్వి – II, పృథ్వి – III

24. పృథ్వి శ్రేణిలోని ఏ క్షిపణిని జలాంతర్గాముల కోసం అభివృద్ధి చేశారు?

జ. సాగరిక (పరిధి 700 కి.మీ)

25. పృథ్వి – III పరిధి, పేలోడ్ సామర్థ్యాలు వరుసగా?

జ. 1000 కిలోలు, 350 కి.మీ.

26. శత్రువు ప్రయోగించిన బాలిస్టిక్ క్షిపణులను మార్గ మధ్యంలోనే నిర్వీర్యం చేయగల క్షిపణి ఏది?

జ. ప్రద్యుమ్న

27. భారతదేశం తలపెట్టిన క్షిపణి కార్యక్రమంలో అత్యంత ఖరీదైన ప్రాజెక్ట్?

జ. ఆకాష్ క్షిపణి ప్రాజెక్ట్

28. భూమి (ఉపరితలం) నుంచి – ఆకాశంలోకి ప్రయోగించే ఆకాష్ క్షిపణి పరిధి ఎంత?

జ. 30 కి.మీ.

29. మాక్ 2.5 (Mach 2.5) వేగంతో దూసుకుపోయే ఆకాష్ క్షిపణి ఏ రకానికి చెందింది?

జ. సూపర్ సోనిక్ క్షిపణి

30. భవిష్యత్తులో DRDO వృద్ధి చేయబోయే ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి (ICBM) పేరు?

జ. సూర్య క్షిపణి

31. సూర్య క్షిపణి లక్షిత పరిధి ఎంత?

జ. 8000 – 12000 కి.మీ.

32. 1998లో మొదలై 2006లో ముగిసిన బ్రహ్మోస్ (Brahmos) సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణి ప్రాజెక్ట్ ను భారతదేశం, ఏ దేశం కలిసి సంయుక్తంగా అభివృద్ధి చేశాయి?

జ. రష్యా

33. బ్రహ్మోస్ (Brahmos) పూర్తి నామం?

జ. బ్రహ్మపుత్ర (భారత్), మాస్క్వా(రష్యా) ఈ రెండూ రెండు దేశాలకు చెందిన ప్రధాన నదులు. వీటిపేరు మీద బ్రహ్మోస్‌ను పిలుస్తారు.

34. ఆమెరికాకు చెందిన సబ్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణి హార్పూన్ కంటే మూడున్నర రెట్ల వేగంతో లక్ష్యాన్ని ఛేదించగల, బ్రహ్మోస్ క్షిపణి ప్రత్యేకత ఏమిటి?

జ. ఈ క్షిపణిని జలాంతర్గాములు, యుద్ధనౌకలు విమానాల నుంచే కాక ఉపరితలం నుంచి కూడా ప్రయోగించవచ్చు. ప్రస్తుతం **బ్రహ్మోస్** ప్రపంచంలోకెల్లా అత్యంత వేగమైన క్రూయిజ్ క్షిపణి .

35. ప్రస్తుతం లేబొరేటరీ పరీక్షల్లో ఉన్న బ్రహ్మోస్ – 2 ఏ రకానికి చెందిన క్షిపణి?

జ. హైపర్ సోనిక్ రకం, మాక్ 6 – 8 వేగంతో దూసుకెళ్ళే ఈ రకం క్షిపణి ధ్వని వేగం కన్నా 8 రెట్ల వేగంతో ప్రయాణిస్తుంది.

36. బ్రహ్మోస్ – 1 క్షిపణికి ఎన్ని కిలోమిటర్ల రేంజ్ (పరిధి) ఉన్నది?

జ. 290

భారతీయ క్షిపణి కార్యక్రమం

1. ఉపరితలం నుంచి గాలిలోకి (Surface-to-surface) ప్రయోగించే 'ఆకాష్ క్షిపణి, అలాగే బ్రహ్మోస్ క్రూయిజ్ క్షిపణి, ఈ రెండింటి గమనానికి (Flight) ఉపయోగించే టెక్నాలజీ ఏది?

జ. ర్యాంజెట్ (Ramjet)

2. ఆకాష్ క్షిపణిని ప్రయోగించేందుకు వాడే యుద్ధ ట్యాంకు ఏది?

జ. T - 72..

3. 9 కి.మీ పరిధి, 5.5 కేజీల పేలోడ్‌తో ఉపరితలం నుంచి గాలిలోకి ప్రయోగించగల క్షిపణి పేరు?

జ. త్రిశూల్ (ప్రస్తుతం ఈ క్షిపణి ప్రాజెక్టు ఆగిపోయింది)

4. మన దగ్గర ఉన్న ట్యాంక్–విధ్వంసక క్షిపణి ఏది?

జ. నాగ్

5. అన్ని వాతావరణ పరిస్థితుల్లోనూ పనిచేయగల థర్డ్ జనరేషన్ నాగ్ క్షిపణి పరిధి ఎంత?

జ. 3 – 7 కి.మీ.

6. భారత సైన్యం కోసం అభివృద్ధి చేసిన షార్ట్‌రేంజ్ (600.కి.మీ) హైపర్‌సోనిక్, ఉపరితలం –నుంచి–ఉపరితలంపైకి ప్రయోగించే క్షిపణి?

జ. శౌర్య

7. శౌర్య క్షిపణి జలాంతర్గాముల కోసం కూడా అభివృద్ధి చేయడం జరిగింది. ఇలా నౌకాదళం కోసం రూపాంతరం చేసిన 'శౌర్య'ను ఏ పేరుతో వ్యవహరిస్తున్నారు?

జ. సాగరిక

8. పినాకా రాకెట్ వ్యవస్థకూ, పృథ్వీ క్షిపణి శ్రేణికీ మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించేందుకు డి.ఆర్.డి.ఓ (DRDO) రూపొందించిన, 150 కి.మీ పరిధి గల క్షిపణి పేరేమిటి?

జ. ప్రహార్